కారెక్కిన కాంగ్రెస్ నాయకులు

- **నియోజకవర్గంలో కారుదే జోరు**
- **పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన విప్**

ఉప్పునుంతల, అక్టోబర్ 14 : మండలంలోని వెల్టూర్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వ్యవహారశైలి నచ్చక బీఆర్ఎస్‌లో శనివారం చేరగా ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు గులాబీ కండువాకప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కొత్త యశోద ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సభలో విప్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకూ అందుతుండడంతో వాటిని ఆకర్షితులై కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరడానికి బారులు తీరుతున్నారన్నారు.

మార్నింగ్‌వాక్‌లో విప్..

అచ్చంపేట, అక్టోబర్ 14 : ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు శనివారం మార్నింగ్‌వాక్‌లో ప్రజలను కలిసి ముచ్చటించారు. ఆర్డీసీ బస్టాండ్ ఎదుట ప్రధాన రహదారిపై ఉన్న టీస్టాల్ వద్ద టీతాగారు. నూతనంగా వేసిన కన్యాకపరమేశ్వరి ఆలయం సీసీరోడ్డును పరిశీలించారు. అక్కడున్న వారిని పేరు పేరునా పలకరించారు. టీస్టాల్స్, కిరణా దుకాణాలు, ఫర్టిలైజర్ తదితర దుకాణాదారులను, రోడ్డుపై ఉన్న సామాన్య ప్రజలను పలకరించారు. బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయ్యాలి అనేది వివరించారు. సామాన్య ప్రజలతో కలిసి టీతాగారు. ఆయన వెంబడి జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, మున్సిపల్ చైర్‌పర్సన్ నర్సింహాగౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పులిజాల రమేశ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్ రమేశ్‌రావు, అంతటిశివ పాల్గొన్నారు.

క్రికెట్ ఆడిన గువ్వల :

అచ్చంపేటలో ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ కొనసాగుతుంది. నియోజకవర్గానికి చెందిన జట్లు తలపడుతున్నాయి. ఈనెల 26వరకు టోర్నమెంట్ కొనసాగుతుంది. టోర్నమెంట్‌లో ఒక జట్టులో ఎమ్మెల్యే గువ్వల జట్టు సభ్యుడిగా ఆడుతున్నారు. శనివారం జరిగిన మ్యాచ్‌లో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బ్యాటింగ్ చేసి 18బంతులకు 14 పరుగులు చేశారు. అందులో రెండు ఫోర్లు ఉన్నాయి. మ్యాచ్‌లో ఓపెనర్‌గా దిగిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బ్యాటింగ్‌లో రాణించి ఉత్సాహ పరిచారు. మంచి బ్యాటింగ్ చేసిన ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఇతర క్రీడాకారులు అభినందించారు.

అచ్చంపేటలో టీతాగుతూ ప్రజలతో ముచ్చటిస్తున్న ప్రభుత్వ విప్ గువ్వల

తిరిగి బీఆర్ఎస్‌లోకి ..

అచ్చంపేట, అక్టోబర్ 14: అమ్రాబాద్ మండలం బీకే ఉప్పునుంతల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువకులను భయభ్రంతులకు గురిచేసి కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ మాయమాటలు చేసి బలవంతంగా కాంగ్రెస్‌లో చేర్చుకోగా తిరిగి వెంబడే అచ్చంపేటకు వచ్చి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పదిమంది యువకులు మొదటి నుంచి బీఆర్ఎస్‌పార్టీలో కొనసాగుతున్నారు. అయితే గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బీఆర్ఎస్ పార్టీకార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని చాలా మంది ఎమ్మెల్యే బాలరాజు దృష్టికి తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఆగడాలు సాగవని తగినబుద్ధి చెప్తామని పార్టీలో చేరిన బీఆర్ఎస్‌శ్రేణులు తెలిపారు.

బీఆర్ఎస్ గెలుపు ఖాయం

బల్మూరు, అక్టోబర్ 14 : అచ్చంపేట ఎమ్మెల్యేగా మరోసారి గువ్వల బాలరాజు గెలువడం ఖాయమని బీఆర్ఎస్ నాయకులు సూల్తాన్, చందు, శ్రీను, మనోహర్, ముస్తాక్‌లు తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే మరోసారి గువ్వలను, సీఎంగా కేసీఆర్‌ను గెలిపిస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసెందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.

పెనిమిళ్ల గడ్డ బీఆర్ఎస్ గడ్డ

అచ్చంపేట, అక్టోబర్ 14: గ్రామాలు, పల్లెల్లో బీఆర్ఎస్ పార్టీకి మరింత ఆదరణ పెరుగుతుంది. గ్రామాల నుంచి కాంగ్రెస్‌పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయి. ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల నుంచి పెద్దఎత్తున కాంగ్రెస్‌శ్రేణులు బీఆర్ఎస్‌లో చేరారు. శుక్రవారం రాత్రి గ్రామానికి వెళ్లిన విప్ బారాజుకు గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ ముఖ్యనాయకులు నాయకులు, కార్యకర్తలు భారీగా మాజీ ఎమ్మెల్యే వంశీకృష్ణ వైఖరినచ్చక ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో పార్టీలో చేరారు.

నరేందర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు నడవాలి

సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 14 : బతికినన్ని రోజులు పేదల కోసమే వారికి విజ్ఞానాన్ని అందించడానికే ప్రజా ఇంజినీర్ నరేందర్ అమరుడని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కోయ వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం పట్టణంలోని టీఎన్‌జీవో భవనంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఏఈఈ నరేందర్ సంస్మరణ సభను సంఘం తరపున నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజల కోసం సైన్సు,ప్రజల కోసం సైన్సు, స్వాలంభన కోసం సైన్స్ అని నమ్మిన సిద్ధాంతం కోసం ప్రాణం పోయే వరకు పనిచేశారని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి అనేక కష్టాలను ఎదుర్కొని ఉద్యోగం సంపాదించుకొని సమాజ అభివృద్ధి దిశగా నీతి నిజాయితీతో చివరి వరకు బతికారని పలువురు కొనియాడి తమతో సార్‌కు ఉన్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. చివరగా నరేందర్ కుమారుడు నితిన్ మాట్లాడుతూ నాన్న సమాజానికి చేసిన సేవలు మరువరానదని మేము కూడా ఆయన బాటలోనే నడుస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలోజనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి వరప్రసాద్, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా కార్యదర్శి పర్వతాలు,జిల్లా నేతలు జితేందర్‌గౌడ్, దేశ్యానాయక్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

బల్మూరు, అక్టోబర్ 14 : మండలంలో ఎన్నికల కోడ్ సందర్భంగా వాహనాల తనిఖీలను చేస్తున్నామని ఎస్సై శేఖర్‌రెడ్డి శనివారం తెలిపారు. ప్రజలు రూ. 50వేలు కంటే ఎక్కువగా తీసుకపోవద్దని ఆయన సూచించారు. అంత కంటే ఎక్కువ డబ్బులుంటే సరైన అధారాలు తప్పక ఉండాలన్నారు. పట్టుబడిన వాటికి పంచానామా నిర్వహించారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నియమాలను పాటించాలని ఆయన కోరారు.

అట్టహాసంగా ఆటల పోటీలు

టెన్నికాయిట్ క్రీడల్లో పాల్గొన్న విద్యార్థులు

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 14 : అచ్చంపేట పట్టణంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆటల పోటీలు అట్టహాసంగా సాగుతున్నాయని ప్రిన్సిపాల్ రాములు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5కె రన్ అండర్ 19లో సి. అనిల్, అండర్-17 డి. సంతోష్, 100 మీటర్లు అండర్-14 ఎ.లోకేశ్, అండర్-17 మల్లేశ్(జేపీ నగర్), 200 మీటర్లు అండర్-4 ఎం.అర్జున్(అయిజ), అండర్-17 కె.మల్లేశ్(జేపీ నగర్), 200 మీటర్లు అండర్-19 బి.భానుప్రసాద్(లింగాల), టెన్నికాయిట్ బాలనగర్ మొదటిస్థానం, క్యారమ్స్ అండర్-14 బిజినేపల్లి మొదటిస్థానం, అండర్-17 గద్వాల మొదటిస్థానం, చెస్ అండర్-14 జేపీ నగర్ మొదటిస్థానంలో గెలుపొందారు. కార్యక్రమంలో డీసీవో దానమయ్య, వైస్ ప్రిన్సిపాల్ మధుసూదన్, ఆర్ఎస్‌సీ వెంకటేశ్వర్లు, పీడీ షెంషీర్‌అలీ, అన్ని గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్, పీఈటీలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చెస్‌లో పాల్గొన్న విద్యార్థులు

నేటి నుంచే నవరాత్రిఉత్సవాలు

సింగారంలో మండపాన్ని నిర్మిసున్న చిన్నారులు

అచ్చంపేట రూరల్, అక్టోబర్ 14 : దుర్గాదేవి అమ్మవారి పండుగ అంటేనే తొమ్మిది రోజుల పాటు నిర్వహించే పండుగ. పక్షం రోజుల ముందుగానే నిర్వాహకుల సందడి మొదలవుతుంది. ఈ సందర్భంగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సిద్దాపూర్ ఎస్సై శేఖర్ గౌడ్ యువతకు సూచించారు. నిర్వాహకులు విగ్రహాల కొనుగోలు చేసి మండపాలను ముస్తాబు చేస్తున్నారు. నవరాత్రుల్లో ప్రత్యేక పూజలు చేసి రాత్రిళ్లు మండపాల ముందు బతుకమ్మ, దుర్గాదేవి, సంప్రదాయ కోలాటం మధ్య నిర్వహిస్తారు.

అన్ని ఏర్పాట్లు చేశాం :

అచ్చంపేట టౌన్, అక్టోబర్ 14 : శ్రీశైల ఉత్తర ద్వార రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ కందూరి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజూ శ్రీ చక్రార్చన సవారణ విశేష అష్టోత్తం, సహస్రనామ కుంకుమార్చన నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా అమ్మవారి అవతారాలు శైలపుత్ర, బ్రహ్మచారిని, చంద్రఘంటా, కుష్మాండ దుర్గ, స్కంద మాతా, కాత్యాని, కాళరాత్రి, మహాగౌరి, సిద్ధిదాయిని, ఉమాదేవీగా వివిధ రూపాల్లో దర్శనమిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు. కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి, తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో సిద్ధమైన మండపం

లింగాలలో.

లింగాల, అక్టోబర్ 14 : శరన్నవరాత్రి ఉత్సవాలకు మండల కేంద్రంలోని మార్కెట్‌యార్డులో శనివారం మండపాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ సందర్భంగా దుర్గామాతాకు ప్రతిష్ఠించేందుకు ఉత్సవకమిటీ సభ్యులు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నారు. 9 రోజుల పాటు ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాహాలు చేస్తున్నారు. 9 రోజుల పాటు బతుకమ్మ, కోలాటాలు, నృత్యాలు, ఆటపాటలతో జాగరణ చేసి ఘనంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నారు. అదేవిధంగా మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూర్, అవుసలికుంట తదితర గ్రామాల్లో నవరాత్రి ఉత్సవాలకు మండపాలను అందంగా ముస్తాబు చేస్తున్నారు.